మెయిన్
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
www.tmedia.net.in
టీ మీడియా డిజిటల్ 1 దశాబ్ది ఉత్సవాలు - 2025 ANNIVERSARY Celebration
సంపుటి : 8
సంచిక : 102
పేజీలు : 3
సోమవారం 03.11.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



ఎల్‌విఎం3-ఎం5 రాకెట్ ప్రయోగం విజయవంతం

టిమీడియా, నవంబర్2, నెల్లూరు:
శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుండి ఎల్‌విఎం3-ఎం5 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఎల్‌విఎం3-ఎం5 నిప్పులు కక్కుతూ ఆదివారం నింగిలోకి దూసుకువెళ్లింది. సిఎంఎస్-03 సమాచార ఉపగ్రహాన్ని మోసుకెళ్లింది. ఈ ఉపగ్రహం భారత్‌కు సమాచార సేవలు అందించనుంది. యుద్ధనౌకలు, జలాంతర్గాముల కమ్యూనికేషన్ సాగించేందుకు తోడ్పడనుంది. ఇప్పటివరకు భారత్ ప్రవేశపెట్టిన ఉపగ్రహాల్లో కెల్లా ఇదే పెద్దది. ఈ ఉపగ్రహం బరువు 4,410కిలోలు.

గెలిచేది మేమే

- ఎన్‌డిఎ, మహాగట్బంధన్‌ల మధ్యే పోటీ
- తేజస్వియాదవ్‌తో ఇంటర్వ్యూ

టిమీడియా, నవంబర్2, పాట్నా :
ఎన్‌డిఎ కూటమి, మహాగట్బంధన్ కూటమిల మధ్యే పోటీ నెలకొనడంతో ఇప్పుడు అందరి దృష్టి బీహార్ ఎన్నికల వైపే ఉంది. ఓటింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఆయా కూటమి నేతలు కూడా ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి ఘోరంగా ఓడిపోతుందని, తామే ఈసారి అధికారంలోకి వచ్చేదని మహాగట్బంధన్ సిఎం అభ్యర్థి తేజస్వియాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఇరవై ఏళ్లుగా నితీష్ ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయారని.. వారు మార్పును కోరుకుంటున్నారని.. ఆ విషయం ఎన్నికల ప్రచారంలో మాకు స్పష్టంగా కనిపిస్తుందని తేజస్వియాదవ్ అంటున్నారు. ఆంగ్ల పత్రిక ది హిందూకిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పంచుకున్న విషయాలు..

మీ ఎన్నికల ప్రచారం ఎలా సాగుతుంది?
బాగా జరుగుతోంది. ఈ ఎన్నికల్లో మహాగట్బంధన్ విజయం సాధిస్తుంది. ఈసారి కచ్చితంగా మార్పు వస్తుందని ప్రజలు నాకు ప్రచారంలో చెబుతున్నారు. వారు కొత్త బీహార్ గురించి, కొత్త ప్రభుత్వ ఏర్పాటు చేయడం గురించే మాట్లాడుకుంటున్నారు. విద్య, నీటిపారుదల, వైద్యం, ఉద్యోగాలు గురించి చెబుతున్నవారే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని ప్రజలు అంటున్నారు. బీహార్ ప్రజలు మహాగట్బంధన్ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారని నాకు పూర్తిగా నమ్మకముంది.

ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా బీహార్‌కు వచ్చినప్పుడల్లా ప్రతిపక్షాలను జంగిల్ రాజ్ అనే ట్యాగ్ లైన్‌తో ఎగతాళి చేస్తున్నారు? దీనిపై మీ స్పందన

వారికి మాట్లాడటానికి వేరే సమస్యలే లేవు. ప్రధాని, అమిత్ షా ఉపయోగించే పదాలను, వాక్యాలను శ్రద్ధగా వింటే మీకే తెలుస్తుంది. వారెంత ప్రతికూల ఆలోచనలతో నిండి ఉన్నారో స్పష్టమవుతుంది. మేము సానుకూల, ప్రగతిశీల రాజకీయాలకే ప్రాధాన్యతనిస్తాము. మేము అభివృద్ధి, దార్శనికత గురించే మాట్లాడతాము.

మీరు ముఖేష్ సహానీని ఉపముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు. ముస్లిం డిప్యూటీ సిఎం గురిం ఏమైనా చర్చిస్తున్నారా? ఆరోజు విలేకరుల సమావేశంలో ముఖేష్‌జీ కాకుండా మరొక డిప్యూటీ సిఎం కూడా ఉంటారని నేను స్పష్టంగా చెప్పాను. సరైన సమయంలో రెండవ డిప్యూటీ సిఎం గురించి కూడా ప్రకటన చేస్తామని నేను అనుకుంటున్నాను.

ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత.. ఇప్పుడు మీపై మరిన్ని బాధ్యతలున్నాయని అనుకుంటున్నారా? గతసారి కూడా నన్ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు. మోసం జరగకపోయి ఉంటే.. అప్పుడే ముఖ్యమంత్రి అయ్యేవాడిని. మేము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేవాళ్లం. ఏదేమైనా.. ప్రస్తుత ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోవడం వల్ల ప్రజలు విసిగిపోయారు. మార్పు కావాలని కోరుకుంటున్నారు. 20 ఏళ్లుగా అధికారంలో ఉన్నా.. బీహార్ పేదరిక రాష్ట్రంగానే ఉంది. వలసలు, నిరుద్యోగం పెరిగిపోయాయి. తలసరి ఆదాయం చాలా తక్కువగా ఉంది. ఇక్కడ పరిశ్రమలు లేవు. పెట్టుబడులు లేవు. దీంతో ప్రజలు మార్పును కోరుకుటున్నారు.

చాలా స్థానాల్లో మహాగట్బంధన్ దాని మిత్రపక్ష పార్టీల మధ్యే పోటీ ఉంది? దీనిపై మీరేమంటారు?

ఇది వ్యూహాత్మకంగా జరిగింది. జార?ండ్‌లో కూడా ఇదే చేశాము. అక్కడ మేము సీట్లు గెలుచుకున్నాము.

బీహార్‌లో మార్పు తీసుకురావడం గురించి మీరు మాట్లాడుతున్నారు? మీకు ఎలాంటి మార్పు కావాలి?

బీహార్ ప్రజలెవరూ కూడా ఉద్యోగాలు, విద్య, మెరుగైన వైద్యం కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. బీహార్‌లోనే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలి. అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. బీహార్‌ను ఐటి హబ్‌గా మార్చాలని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని నేను కోరుకుంటున్నాను.

రాహుల్ గాంధీ, మీరు బెయిల్‌పై బయట ఉన్నారని ప్రధాని మోడీ అన్నారు కదా?

అవును. ప్రధానమంత్రి ఇడి, సిబిఐలను ఉపయోగించి ఎవరిపైనైనా కేసు నమోదు చేయాలనుకుంటే.. దానిని చేయగలరు. ఆ సమయంలో మేము బెయిల్ తీసుకోవాలి. అదే బిజెపిలో చేరితే.. ఎలాంటి మరకలు లేకుండా ఉంటారు. అవినీతి పరులను వారు ముఖ్యమంత్రులను చేస్తారు. మహారాష్ట్రనే చూడండి. వాళ్లకి తగినట్టుగా ప్రయోజనం దక్కింది. అవినీతిపరులే రాజా హరిశ్చంద్రులయ్యారు. అస్సాంనే చూడండి. అవినీతిపరుడినే ముఖ్యమంత్రిని చేశారు. ఎవరైనా బిజెపిలో చేరితో పాపాలన్నీ తొలగిపోతాయి. బిజెపిలోని అవినీతిపరులందరినీ పాలతో కడుగుతారు.

గత ఎన్నికల్లో చిరాగ్ పాశ్వాన్ ఒంటరిగా పోటీ చేశారు. ఇప్పుడేమో ఎన్‌డిఎలో భాగమయ్యారు?

ఈసారి ముఖేష్ సహానీ జీ మాతో ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చిరాగ్ పాశ్వాన్ ఎన్‌డిఎకే కాదు.. మహాగట్బంధన్‌కు కూడా నష్టం కలిగించారు.

మై (ముస్లింలు %-% యాదవులు) మీ ప్రధాన ఓటు బ్యాంకు. కానీ మీరు ఆ ఓటు బ్యాంకును కాదనుకుంటున్నట్లు కనిపిస్తోంది?

నేను అందరినీ నా ఓటు బ్యాంకుగానే భావిస్తాను. నేను అందరినీ కలుపుకుంటూ వెళ్లాలనుకుంటున్నాను. అందరితో కలిపి కొత్త బీహార్‌ను నిర్మించాలనుకుంటున్నాను.

మీ అన్నయ్య తేజ్ ప్రతాప్ యాదవ్ ఆర్‌జెడి అభ్యర్థిపై పోటీ చేస్తున్నారు? మీరు అతనికేం చెబుతారు?

ప్రజాస్వామంయలో ప్రతి ఒక్కరికీ ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉంది. బీహార్ ప్రజలు మా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో ఆయన మహాగట్బంధన్‌పై ఎటువంటి ప్రభావం చూపరు.

నితీష్ కుమార్‌తో ఎన్నికల తర్వాత పొత్తు కుదుర్చుకునే అవకాశం ఉందా?

అలాంటిదేమీ లేదు. మేము అలాంటి పుకార్లను నమ్మము. ఎన్నికల తర్వాత జెడియు పార్టీనే ఉండదు. ఒకవేళ ఆ పార్టీ టికెట్‌పై గెలిచివారు కొందరు బిజెపిలోకి%% కొందరు ఆర్‌జెడిలోకి చేరతారు.

నితీష్‌కుమార్‌ను బిజెపి మళ్లీ ముఖ్యమంత్రిని చెయ్యదని మీరెలా అనుకుంటున్నారు?

బిజెపి మాస్క్ వేసుకుంది. అమిత్‌షానే మొత్తం పరిపాలనను నియంత్రిస్తున్నారు. డిజిపి నుంచి చీఫ్ సెక్రటరీ వరకు అందరూ ఆయనకే చెబుతున్నారు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదు. ఎస్‌పిలతో వారే సమీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో నితీష్ అధికారంలో ఉన్నా.. ఎప్పుడూ ఇలా జరగలేదు.

నితీష్‌కుమార్ మిమ్మల్ని బచ్చా అంటారు?

అవును. అతనికి నేను బచ్చానే. కానీ రాజ్యాంగబద్ధంగా పెద్దవాడిని. ఇప్పుడు తండ్రిని కూడా.

మీరు బిజెపినే విమర్శిస్తుంటారు.. నితీష్‌కుమార్‌ను విమర్శించరు ఎందుకలా?

నాకు ఆయనపట్ల సానుభూతి ఉంది. ప్రస్తుతం ఆయన అలాంటి స్థితిలో ఉన్నారు. ఆయన గురించి మాట్లాడడం నాకు పెద్దగా ఇష్టం లేదు. బిజెపి నేతలు ఆయన్ని నాశనం చేశారు. బిజెపి నేతలే కాదు.. ఆయన పార్టీలో బిజెపి మైండ్‌సెట్ ఉన్న రిటైర్డ్ అధికారులు కూడా ఆయనకు ఎక్కువ నష్టాన్ని కలిగించారు.

ప్రైవేట్ కాలేజీల
నిరవధిక బంద్
బకాయిలపై ముగిసిన డెడ్‌లైన్

టి మీడియా, నవంబర్ 2,హైదరాబాద్ బ్యూరో:
ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ బకాయిలపై ప్రభుత్వానికి ప్రైవేట్ కాలేజీలు ఇచ్చిన డెడ్‌లైన్ ముగిసింది%%! మరోవైపు ప్రైవేట్ కాలేజీలపై విజిలెన్స్ తనిఖీలకు తెలంగాణ సర్కార్ ఆదేశించింది. బకాయిలు అడిగితే విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్లతో కౌంటర్ అటాక్ చేస్తారా అంటూ ప్రైవేటు విద్యా సంస్థల సమాఖ్య మండిపడుతోంది. దీంతో ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ విషయంలో ఏం జరగబోతోంది..అన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది.ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిల కోసం తెలంగాణ సర్కార్‌తో తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధమైంది ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య. 10 వేల కోట్ల రూపాయల పెండింగ్ బకాయిల్లో%%కనీసం వెయ్యి కోట్ల రూపాయలు అయినా చెల్లించమని ప్రైవేటు విద్యా సంస్థలు అడుగుతున్నాయి. 600 కోట్లు ఇస్తామని, 300 కోట్ల రూపాయలే ప్రభుత్వం ఇచ్చిందంటోంది విద్యాసంస్థల సమాఖ్య. పెండింగ్ బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వానికి నవంబర్ 1దాకా ఇచ్చిన గడువు ముగియడంతో%%సోమవారం నుంచి నిరవధిక బంద్ పాటించనున్నాయి

విద్యా సంస్థలు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో సమ్మె సైరన్ మోగించారు. తెలంగాణవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్, బీఎడ్, బీఈడీ, నర్సింగ్, లా, ఎంబీఏ%% సహా వృత్తి విద్య కాలేజీలు మూతపడనున్నాయి.అయితే ఫీజు రీయింబర్స్‌మెంట్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ నిధుల కిందకు వచ్చే అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు, కళాశాలలను సమగ్రంగా తనిఖీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల దుర్వినియోగాన్ని గుర్తించడానికి, పేద, వెనుకబడిన విద్యార్థుల కోసం ఉద్దేశించిన నిధులు సరిగ్గా ఉపయోగిస్తున్నారా లేదా? తెలుసుకునేందుకు తనిఖీలు నిర్వహించాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. ఈ విజిలెన్స్ బృందాలు తెలంగాణ అంతటా ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, బి.ఎడ్కోర్సులను అందించే ప్రొఫెషనల్ కళాశాలలతో పాటు డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలను తనిఖీ చేస్తాయి. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, సీఐడీ, ఏసీబీ, ఇంటెలిజెన్స్, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, వరంగల్ పోలీసు కమిషనరేట్ల మద్దతుతో ఈ తనిఖీలు నిర్వహిస్తారు.తాము బకాయిలు చెల్లించమని అడిగితే విజిలెన్స్ టీమ్స్‌తో ఇన్‌స్పెక్షన్ అంటూ సర్కార్ కౌంటర్ అటాక్ చేయడం దుర్మారం అంటున్నాయి ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు. విజిలెన్స్ దాడులకు భయపడేది లేదంటున్నారు వాళ్లు. 6వ తేదీన హైదరాబాద్‌లో 2లక్షలమంది లెక్చరర్లతో మీటింగ్ పెడతామని, 10 లేదా 11వ తేదీన 10లక్షలమంది విద్యార్థులతో సభ పెడతామని కార్యాచరణ ప్రకటించాయి ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు. ప్రైవేటు కాలేజీలు, ప్రభుత్వానికి మధ్య పోరులో విద్యార్థులు నలిగిపోయేలా ఉన్నారు. ఇది ఎటు దారితీస్తుందో చూడాలి.

ఎస్ఐఆర్‌పై
సుప్రీంకోర్టుకు తమిళనాడు ప్రభుత్వం

- స్టాలిన్ అధ్యక్షతన బహుళ పార్టీల సమావేశం

టి మీడియా, నవంబర్2,చెన్నై :
ఎస్ఐఆర్‌కి వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. స్టాలిన్ అధ్యక్షతన బహుళ పార్టీల సమావేశం ఆదివారం జరిగింది. ఎస్ఐఆర్‌కి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పోరాడాలన్న తీర్మానాన్ని ఈ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. బీహార్ ఎస్ఐఆర్ కేసులో సుప్రీంకోర్టు ఇప్పటికీ తీర్పును వెలువరించలేదని, దీంతో ఈ ప్రక్రియ ప్రజాస్వామ్య, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని తీర్మానం విమర్శించింది. ఈ సమయంలో ఎస్ఐఆర్ ఆమోద యోగ్యం కాదని, ఈ ప్రక్రియను విరమించుకోవాలని ఎన్నికల సంఘం (ఇసి)ని కోరింది. లోపాలను తొలగించిన తర్వాత , సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా, 2026లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత తగిన సమయంలో పారదర్శకంగా దీనిని నిర్వహించాలని తీర్మానం పేర్కొంది.తమిళనాడులోని పలు రాజకీయ పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నప్పటికీ.. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం చేతిలో 'కీలుబమ్మ' అయిన ఇసి అప్రజాస్వామిక పద్ధతిలో పనిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తీర్మానం పేర్కొంది. బీహార్‌లో ఎస్ఐఆర్ పేరిట మైనారిటీలు, బిజెపిని వ్యతిరేకించే వారి ఓట్లను తొలగించారని, సుప్రీంకోర్టులో, బహిరంగంగా ఈ అంశంపై ప్రకటన చేయడంలో ఇసి విఫలమైందని పేర్కొంది. తమిళనాడు సహా 11 రాష్ట్రాల్లో ఇసి ఏకపక్షంగా ప్రకటించిన ఎస్ఐఆర్, ప్రజల ఓటు హక్కును హరించడం, ప్రజాస్వామ్యాన్ని నిలువునా పూడ్చిపెడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదని సమావేశం పేర్కొంది. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 169 ప్రకారం గెజిట్‌లో నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత మాత్రమే ఎస్ఐఆర్ నిర్వహించాలని స్పష్టం చేసింది. ఆధార్ పన్నెండవ పత్రంగా ఉండాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించనందున, ఎస్ఐఆర్ చట్టవిరుద్ధమని మండిపడింది.ఓటర్ల పుట్టిన తేదీకి సంబంధించిన పత్రాలను ఇఆర్‌ఓ కోరినపుడు సమర్పించాలని ప్రకటన పేర్కొందని, అయితే ఎప్పుడు డిమాండ్ చేస్తారు, దరఖాస్తు ఫార్మాట్ ఏమిటి, ఎన్ని రోజులు అనుమతిస్తారు, ఎవరికి సమర్పించాలని అన్న ప్రశ్నలకు సమాధానం లేదని .. అంటే ఓటర్ల పేర్లను తొలగించే ప్రణాళిక ఉన్నట్లు కనిపిస్తోందని తీర్మానం తెలిపింది. నవంబర్ 4 నుండి డిసెంబర్ 4 మధ్య ఈశాన్య రుతుపవనాలు గరిష్టస్థాయికి చేరుకుంటాయని, చాలామంది ఓటర్లు గ్రామీణ రైతులైనందున వారు ఫారాలను సమర్పించడానికి తగినంత సమయం ఉండదని, భారీ వర్షాలవల్ల తలెత్తే అత్యవసర పరిస్థితులను నిర్వహించడంలో రెవెన్యూశాఖ బిజీగా ఉంటుందని, ఈ కాలం ఎస్ఐఆర్‌కి తగినది కాదని తెలిపింది. ఎస్ఐఆర్‌ను నిష్పాక్షికంగా, న్యాయమైన రీతిలో, పారదర్శకంగా నిర్వహించాలని తీర్మానం పునరుద్ఘాటించింది. అన్ని పార్టీలకు సమాన అవకాశాలను కల్పించే బాధ్యతను రాజ్యాంగం ఎన్నికల కమిషన్‌కు అప్పగించిందని, కానీ ఇసి కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తోందని సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది.

బీఆర్ఎస్ కార్యాలయంపై
కాంగ్రెస్ దాడి
ఫ్లెక్సీలు చించివేత, ఫర్నీచర్‌కు నిప్పు

టిమీడియా, నవంబర్2,మణుగూరు (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా):
రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు మళ్లీ చెలరేగాయి. ఖమ్మం జిల్లాలోని మణుగూరులో ఆదివారం ఉదయం హై టెన్షన్ వాతావరణం నెలకొంది. అధికార కాంగ్రెస్ పార్టీ మరియు ప్రతిపక్ష బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణాత్మక పరిస్థితులు చోటు చేసు కున్నాయి.తాజాగా కాంగ్రెస్ కార్యకర్తలు మణుగూరులోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. కార్యాలయంలో ఉన్న ఫ్లెక్సీలను చించివేయడంతో పాటు, ఫర్నీచర్‌ను తగలబెట్టారు. ఆఫీసు ప్రాంగణం అంతా పొగలతో కమ్ముకుంది. అనంతరం కాంగ్రెస్ జెండాను ఆఫీసుపై ఎగురవేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోఅప్పటి ఎమ్మెల్యే పోలీసు బందోబస్తుతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆక్రమించి గులాబీ రంగులు వేయించినట్లు వారు ఆరోపించారు.ఈ నేపథ్యంలో ఉదయం కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగగా, పరిస్థితి వేడెక్కింది. ఆఫీసుపై దాడి చేసిన కాంగ్రెస్ కార్యకర్తల చర్యలతో బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు అక్కడికి చేరుకొని, "సీఎం రేవంత్ రెడ్డి, మణుగూరు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా" నినాదాలు చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని, ఇరుపార్టీల మధ్య ఘర్షణలు జరగకుండా అదుపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతానికి అక్కడ భారీగా పోలీసు బలగాలు మోహరించగా, పరిస్థితి నియంత్రణలో ఉందని అధికారులు తెలిపారు.

ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం
విజయవాడలోనూ లేడీ డాన్ అరాచకాలు

టీ మీడియా,నవంబర్ 2, విజయవాడ :
వైఎస్సార్సీపీ హయాంలో పోలీసు శాఖలో తిష్ఠ వేసి అనేక వ్యవహారాలు చక్కబెట్టుకున్న నిడిగుంట అరుణ అరాచకాలు విజయవాడలోనూ సాగాయి. ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యవహారంలో సూర్యారావుపేట స్టేషన్‌లో రమేశ్?బాబు అనే వృద్ధుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. దీనిపై పీటీ వారెంట్‌పై నిందితురాలు అరుణను విజయవాడలోని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో తిరిగి నెల్లూరు కారాగారానికి తరలించారు.

ఈమె చేతిలో మోసపోయిన పలువురు బాధితులు ఉన్నారని భావిస్తున్నారు. ప్రస్తుతానికి ఈ కేసుకు సంబంధించి ఒక్కరే ఫిర్యాదు చేశారు. 2021లో తాను డీజీపీ కార్యాలయం బయట బంగారు అలియాస్ రజనీకాంత్‌ను కలిసి తెలిసిన వారికి ఉద్యోగాలు కావాలని అడిగినట్లు ఫిర్యాదుదారుడు చెబుతున్నారు. బంగారు అనే వ్యక్తి పోలీసు శాఖలో ఉద్యోగా? లేక అప్పట్లో డీజీపీ కార్యాలయంలో అరుణ ఏర్పాటు చేసుకున్న వ్యక్తా? అనేది బయటకు రాలేదు. ఈ కేసుపై పోలీసులు గోప్యత పాటిస్తున్నారు. అరుణను కస్టడీకి తీసుకుని మరిన్ని వివరాలు రాబట్టే యోచనలో ఉన్నారు.

ఫిర్యాదుదారుడికి బెదిరింపులు
ప్రస్తుతం అరుణ నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉంది. అయినా ఆమె వ్యవహార శైలి ఏ మాత్రం మారలేదు. విజయవాడలో కోర్టుకు తీసుకొచ్చిన సందర్భంలోనూ ఫిర్యాదుదారుడి పట్ల దురుసుగా ప్రవర్తించింది. 'నేను బయటకు వచ్చాక నీ అంతు చూస్తా, నిన్ను నాశనం చేస్తా' అని విరుచుకుపడింది. తాను జైలులో ఉన్నా ఓ ఎస్సై ద్వారా తనకు అన్నీ తెలుస్తుంటాయని హెచ్చరించింది. గూడూరుకు చెందిన బుల్లెట్‌బాబు అలియాస్ ఉదయభాస్కర్‌పై అక్కడ పలు కేసులున్నాయి. ఇతనితో కలసి ఈ కేసులో అరుణ డబ్బులు వసూలు చేసింది.

విజయవాడలో ఫిర్యాదు
ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలకు అరుణ, ఆమె అనుచరుడు బుల్లెట్‌బాబు విజయవాడలో విడతల వారీగా రూ.24.50 లక్షలు తీసుకున్నారు. ఉద్యోగాలు ఇప్పించమని తనను ఆశ్రయించిన వీరులపాడు వారి నుంచి డబ్బు తీసుకుని అరుణ ముఠాకు రమేశ్?బాబు ఇచ్చినట్లు తెలిసింది. వైఎస్సార్సీపీ హయాంలో నెల్లూరు జిల్లాలో ఆమె హవా నడుస్తుండడంతో రమేశ్?బాబు ఆమెకు వ్యతిరేకంగా ఫిర్యాదు ఇచ్చేందుకూ సాహసించలేదు. ఇందుకు వీరి బెదిరింపులే కారణం. రెండేళ్ల కిందట డబ్బులు వెనక్కి ఇవ్వమని అడగడంతో నెల్లూరు పిలిపించి వృద్ధుడిని తీవ్రంగా బెదిరించి పంపారు. ఇటీవల అరుణ అరెస్టు తర్వాత నెల్లూరు పోలీసులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఫిర్యాదుదారుడు రమేశ్?బాబు కలిశారు. వారి సూచన మేరకు విజయవాడలో ఫిర్యాదు చేశారు.

వీఓఐపీ ద్వారా కాల్స్?
తాము ఏ నెంబరు నుంచి ఫోన్ చేస్తున్నామో తెలియకుండా ఉండేందుకు అరుణ అనుచరులు ప్రాక్సీ సర్వర్, వీఓఐపీ (వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రొటోకాల్) ద్వారా మాట్లాడేవారు. ఎక్కడా మొబైళ్లను వాడకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. డబ్బులు తీసుకునేందుకు ఈ గ్యాంగ్ విజయవాడ వచ్చినప్పుడు రమేశ్?బాబు ఫోన్ తీసుకుని అందులో వివరాలను క్షుణ్ణంగా పరిశీలించేవారు. ఫోన్ రికార్డింగ్ చేస్తున్నారా? ఏవైనా కీలక ఆధారాలు ఉన్నాయా? అని పరిశీలించాకే ఇచ్చేవారు. తీసుకున్న డబ్బులు కానీ, ఉద్యోగాలు కానీ ఇవ్వకపోవడంతో రూ.24.50 లక్షలు రమేశ్?బాబు వీరులపాడు వారికి అందజేశారు.

హైడ్రా అరాచకాలు
కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

టీ మీడియా, నవంబర్ 2, హైదరాబాద్:
హైడ్రా చర్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం తెలంగాణ భవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. హైడ్రా బాధితులతో కలిసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఎగ్జిబిషన్ చేశారు. పెద్దలకూ న్యాయం.. పేదలకూ న్యాయం నినాదంతో హైడ్రా వెళ్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. అర్ధరాత్రి.. అపరాత్రి లేకుండా పేదల ఇళ్లు కూల్చి వేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో భవన నిర్మాణాలు మాత్రమే కనిపించేవాని, హైదరాబాద్ మహా నగరంలో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్తు చేశారు. సచివాలయం, టీహబ్, వీహబ్, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, అలాగే హైదరాబాద్ లో 42 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లు నిర్మించామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండేళ్లలో నగరంలో కొత్తగా ఒక్క నిర్మాణం చేపట్టలేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్యాయం జరిగిన వారికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెరువును పూడ్చి ఇల్లు కడితే ఎందుకు కూల్చలేదు..?, ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న మంత్రి వివేక్ వెంకటస్వామి ఇల్లు కూల్చే ధైర్యం ఉందా..? అని కేటీర్ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు దుర్గంచెరువు ఎఫ్టీఎల్ లో ఉందని, అయితే ఆయన కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునేందుకు హైడ్రా సమయం ఇచ్చిందన్నారు. పేదలు రాజప్రసాదాలు, ప్యాలెస్ లు కట్టుకపోయినా వాటిని కూల్చివేశారని, పేద్దవాళ్లు భవంతులు, ఫామ్ హౌస్ లు నిర్మిస్తే వాటిని కూల్చే ధైర్యం లేదన్నారు. గాజులరామారంలో అరికెపూడి గాంధీ స్థలం జోలికి వెళ్లలేదని, అక్కడ పేదలు నివాసం ఉంటున్న ఇళ్లపైకి మాత్రం బుల్డోజర్లు, పోలీసులను పంపారని కేటీఆర్ దుయ్యాబట్టారు.

ఎన్నికల కమిషన్ హింసను సహించదు

• సీఈసీ జ్ఞానేశ్ కుమార్

టి మీడియా, నవంబర్2, కాన్పూర్ :

జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ మద్దతుదారు దులార్ చంద్ యాదవ్ హత్య కేసులో జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్ అరెస్టైన వేళ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషన్ హింసను సహించబోదని తెలిపారు. బిహార్ ప్రజలు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. ఓటర్లు శాంతియుతంగా ఓటు వేయగలరని నిర్ధారించుకోవడానికి ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉందన్నారు. ఉత్తర్?ప్రదేశ్?లోని ఐఐటీ కాన్పూర్?లో జరిగిన ఓ కార్యక్రమంలో జ్ఞానేశ్ కుమార్ పాల్గొన్నారు. ఈ క్రమంలో బిహార్ ఎన్నికల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.

అందరూ సమానమే

ఎన్నికల కమిషన్?కు పాలకపక్షం, ప్రతిపక్షం రెండూ సమానమేనని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. "బిహార్ ఎన్నికలలో ప్రతి రాజకీయ పార్టీ తమదైన విధానంలో ఓటర్లను తమకు ఓటు వేయమని అడుగుతోంది. ఎన్నికల కమిషన్?కు అధికార పార్టీ, విపక్ష పార్టీ రెండూ సమానమే. ఈసీ ఎప్పుడూ తటస్థంగా వ్యవహరిస్తుంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు పారదర్శకంగా, సమర్థవంతంగా జరుగుతాయి. యావత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తాయని ఆశిస్తున్నాను" అని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు.

ఈ హత్య వేళ సీఈసీ కీలక వ్యాఖ్యలు

బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ జన్ సురాజ్ వ్యవస్థాపకుడు పీకే మద్దతుదారుడు దులార్ చంద్ యాదవ్ హత్య తీవ్ర కలకలం రేపింది. ఈ హత్య కేసులో జేడీయూ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అనంత్ సింగ్?ను పోలీసులు అరెస్టు చేశారు. కాగా, అనంత్ సింగ్ పట్నా జిల్లాలోని మొకామా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జేడీయూ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. దులార్ చంద్ హత్య నేపథ్యంలో పోలీసులు అనంత్ సింగ్?పై నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఆదివారం వేకువజామున బార్హ్?లోని ఆయన నివాసానికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అనంత్ సింగ్ అనుచరులు మణికాంత్ ఠాకూర్, రంజీత్ రామ్ అనే మరో ఇద్దరిని కూడా అరెస్ట్ చేసారు. వీరిని విచారించేందుకు పట్నాకు తరలించారు. బిహార్?లో గ్యాంగ్ స్టర్?గా పేరున్న దులార్ చంద్ యాదవ్ ఇటీవల పీకేకు చెందిన జన్ సురాజ్ పార్టీలో చేరి పాలిటిక్స్?లోకి ఎంట్రీ ఇచ్చారు. తన మేనల్లుడు, జన సురాజ్ పార్టీ మొకామా అభ్యర్థి పీయూశ్ ప్రియదర్శి తరపున అక్టోబర్ 30న ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఈ గొడవలో దులార్ చంద్ జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించగా, ఆ సమయంలోనే అతనిపై కాల్పులు జరిగాయి. దీంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఈ కేసులో జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్?ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో బిహార్?లో హింసను సహించబోమని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వ్యాఖ్యానించారు. బిహార్ ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా జరుపుతామన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

టిమీడియా, నవంబర్2,సుల్తానాబాద్:

రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలు గడిచిన అభివృద్ధిని మరిచి పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశాన్ని అగ్ర భాగాన నిలిపిన బిజెపి నేతలపై అనుచిత వాక్యాలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శమని బిజెపి పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. ఆదివారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక పూసల చౌరస్తా వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేపట్టి ముఖ్యమంత్రి,కి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన హామీలను అమలు పరచడంలో వైఫల్యం చెంది అనతి కాలంలోనే ప్రజల మన్నలను కోల్పోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇలాంటి ముఖ్యమంత్రి గతంలో ఎప్పుడు చూడలేదని ఆరోపించారు. కోట్లాది రూపాయలు వెచ్చించి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేస్తున్న బిజెపి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం అన్నారు. కేంద్రంలో ప్రధాని వద్దకు వెళ్లి నిధుల కోసం మోకరిల్లుతూ రాష్ట్రానికి వచ్చి బిజెపిని దూషించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాటిగా మారింది అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలో రైతులు అకాల వర్షంతో నష్టపోతే పరామర్శించిన దాఖలాలు లేవని అన్నారు. రైతులను పట్టించుకున్న పాపాన పోని దౌర్భాగ్య ప్రభుత్వం అని దూషించారు. ఈ కార్యక్రమంలో. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మండల ప్రభారీ కామని రాజేంద్రప్రసాద్,మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము తిరుపతి,జిల్లా కౌన్సిల్ మెంబర్ వెగోళం శ్రీనివాస్ సీనియర్ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,మండల ప్రధానకార్యదర్శి కోట నాగేశ్వర్,ఉషన అన్వేష్,గుంటి కుమార్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వడ్లకొండ మహేష్, మెంగాని రామకృష్ణ, పెర్క రమేష్, చిట్టవేని సదయ్య, శేఖర్ మాష్టర్,జెట్టి శ్రీనివాస్, నల్లవేల్లి శంకర్, మనోహర్,సలిగంటి కొమురయ్య, ఎల్లయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

11న మెగా జాబ్ మేళా

• సింగరేణి సహకారంతో నిర్వహణ

టిమీడియా, నవంబర్2,కొత్తగూడెం :

కొత్తగూడెం నియోజకవర్గం తో పాటు చుట్టు పక్కల ప్రాంతాల నిరుద్యోగుల కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 11 న మెగా జాబ్ మేళా ను నిర్వహించనున్నట్లు కొత్తగూడెం శాసన సభ్యులు కూన%శీ%నేని సాంబశివరావు తెలిపారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సహకారంతో ఈ నెల 11న కొత్తగూడెం క్లబ్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని , ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పించాలానే సదుద్దేశంతో చేస్తున్న ఈ ప్రయత్నానికి అన్నీ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సేవ సంఘాలు కలిసి రావాలని ఎం ఎల్ ఏ పిలుపునిచ్చారు. హైదరాబాద్ తో పాటు ఈత ప్రాంతాలకు చెందిన సుమారు 60కంపెనీలు ఈ జాబ్ మేళా లో పాల్గొంటున్నాయి వివరించారు. ఐ టీ, బ్యాంకింగ్, ఫార్మసీ, బీ పీ ఓ, సర్వీస్ సెక్టార్, మార్కెటింగ్ తదితర రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. జాబ్ మేళా కు హాజరయ్యే అభ్యర్థులు ఆన్ లైన్ లో కూడా దరఖాస్తు చేసుకునేలా, క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ నెల 6న జిల్లా అధికారులతో, సింగరేణి ఉన్నతాధికారులతో ఒక సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి మరిన్ని వివరాలను వెల్లడించనున్నట్లు ఎం ఎల్ ఏ పేర్కొన్నారు. సుమారు రెండువేల మంది యువతకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని ప్రతీ ఒక్కరూ ఈ జాబ్ మేళా కు సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సింగరేణి జనరల్ మేనేజర్ షాలెం రాజు, ఏ జీ ఎం కోటిరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, నాయకులు కంచర్ల జమలయ్య, మల్లికార్జున, క్రిస్టోఫర్, మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

టిమీడియా, నవంబర్2,హన్వాడ:

ప్రస్తుతంతో పాటు భవిష్యత్తు తరాలకు సముచిత స్థానం కల్పించాలని సంకల్పంతోనే ప్రతి అడుగు వేస్తున్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ నియోజకవర్గం హన్వాడ మండలంలోని గుడి మల్కాపూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ మేరకు గ్రామంలోడికి అడుగుపెట్టిన వెంటనే ఎమ్మెల్యేకు డప్పులు కొడుతూ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామని, ప్రతి గ్రామంలోని ప్రతి వీధికి రహదారులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తూ శుభ్రత, ఆరోగ్యకర వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందిని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి%-%సామాజిక న్యాయం లక్ష్యంగా ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పారదర్శకంగా వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రజలు గ్రామ అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, బుద్దారం సుధాకర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణయ్య, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, నవనీత, యాదయ్య, వెంకట్ రెడ్డి, బాల గౌడ్, ఆంజనేయులు, అంజయ్య, యాదిరెడ్డి, శివ, విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దాడులు చేయడం హేయమైన చర్య

టిమీడియా, నవంబర్2,భద్రాచలం:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్ కాల్చివేసి, పార్టీ కార్యాలయాన్ని ఆక్రమించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు కరెక్ట్ కాదని మండిపడ్డారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ... మణుగూరు మండల పార్టీ కార్యాలయానికి సంబంధించిన ఇంటి పన్ను అన్ని పత్రాలు కాంతారావు పేరు మీద ఉన్నాయని, చట్ట ప్రకారం అన్ని అనుమతులు ఆయనకు ఉన్నప్పటికీ చట్టాన్ని అతిక్రమించి దాడి చేసి పార్టీ కార్యాలయాన్ని స్వాధీనపరచుకోవడం కాంగ్రెస్ పార్టీ నైజానికి నిదర్శమన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల నేపథ్యంలో మణుగూరు మండలానికి సంబంధించిన పార్టీ కార్యకర్తలు నాయకులు ఎన్నికల ప్రచారంలో ఉండగా ఎవరూ లేని సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దౌర్జన్యం చేసి పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు.

షాపులు కోల్పోయిన వ్యాపారులకు పునరావాసం

టి మీడియా, నవంబర్ 2,బెల్లంపల్లి:

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి నుండి కాంటా చౌరస్తా వరకు 100 ఫీట్ల విస్తరణలో రోడ్డుకు రెండు వైపులా దుకాణాలు, షెడ్లు కోల్పోయిన చిరు వ్యాపారులకు పునరావాసం కల్పిస్తామని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ తెలిపారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ సమస్య కారణంగా ప్రభుత్వం చేపట్టిన రోడ్డు విస్తరణలో షాపులు, కోళ్ల అమ్మకం వ్యాపారులు, , పండ్లు తోపుడు బండ్ల అమ్మకం దారులు, పాన్ టేలా ల వ్యాపారులను గుర్తించి పాత సిఎస్పి వద్దగల రెండు ఎకరాల స్థలంలో పునరావసం కల్పిస్తామన్నారు. అక్కడే షాపులు నడుపుకునేందుకు తగిన ఏర్పాట్లు చేపడతామన్నారు. వ్యాపారులు ఎవరు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని కోరారు.

పెద్ద చెరువుకు పొంచివున్న ముప్పు

• చిన్న తూముకు పడ్డ బుంగ

టిమీడియా, నవంబర్2,ముత్తారం :

మండలంలోని పారుపల్లి పెద్ద చెరువుకు ప్రమాదం పొంచివుంది. చెరువు వద్ద ఉన్న చిన్న తూముకు బుంగ పడటంతో తెగిపోయే ప్రమాదంలో ఉంది. అధికారులు వెంటనే స్పందించి తక్షణమే మరమత్తులు చేపట్టాలని పారుపల్లి మాజీ సర్పంచ్ చొప్పరి సరోజన సంపత్, ముత్తారం మాజీ సర్పంచ్ తూటీ రజీతరఫి కోరారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఈ చెరువుకు బుంగ పడిందని, దీంతో చెరువు కట్టకు ప్రమాదం పొంచి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు ఆయకట్టు కింద దాదాపు వందల ఎకరాల పొలాలు ఉన్నాయని, మత్స్యకారులు కూడా తీవ్రంగా నష్టపోతారని, ఈ బుంగను తక్షణమే పూడ్చి వేయకపోతే పెద్ద ప్రమాదం తప్పదని వారు అధికారులకు సూచిస్తున్నారు. ప్రమాదం జరగకముందే చెరువుకు పడ్డ బుంగను పూడ్చి ఇటు రైతులను అటు మత్స్యకారులను ఆదుకోవాలని ప్రజలు, మాజీ సర్పంచ్ అధికారులను కోరారు.

బాలింతకు పురుడు పోసిన 108 సిబ్బంది

• తల్లి, బిడ్డ క్షేమం

టిమీడియా, నవంబర్2,రామగిరి :

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన బాలింత గోవిందుల మౌనిక(28)కు పురిటి నొప్పులు ప్రారంభం కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108కి సమాచారం అందించారు. హుటాహుటిన అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకోగానే మహిళకు పురిటి నొప్పులు తీవ్రతరం కావడంతో 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్ చాకచక్యంగా వ్యవహరించి, వారి ఇంట్లోనే డెలివరీ నిర్వహించారు. ఆడపడుచు పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రాథమిక చికిత్స అనంతరం తల్లి, బిడ్డలను తదుపరి చికిత్స నిమిత్తం పెద్దపల్లిలోని మాత శిశు ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని, సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్, పైలట్ మామిడి సంపత్ లకు మాతా శిశు ఆరోగ్య సిబ్బంది అభినందనలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ నాయకులు అయ్యన్న మృతి

టిమీడియా, నవంబర్2,జడ్చర్ల:

పట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థల కళాకారులు మాజీ మార్కెట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయ్యన్నచెందుతూ అస్వస్థతో మృతి చెందారు. మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయ్యన్న అకాల మరణం పట్ల జడ్చర్ల శాసనసభ్యులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ విచారం వ్యక్తం చేశారు. అయ్యన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ఇవ్వాలని అయ్యన్న ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. అయ్యన్న మృతి కల రంగానికి తీరని లోటని రంగస్థల కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకి సంఘం నాయకులు, పట్టణ ప్రజలు, ప్రముఖులు అయ్యన్న మృతదేహం దగ్గర నివాళులర్పించారు.

ఆత్మకూరు లో పద సంచాలన్

టి మీడియా ,నవంబర్ 2,ఆత్మకూరు:రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాతాబ్ది ఉత్సవాల్లో భాగంగామన ఆత్మకూరు పట్టణంలో సాయంత్రం 4 గంటలకు శిశు మందిర్ నుంచి పద సంచాలన్ ప్రారంభించారు. పద స చాలన్ లో ఆర్ఎస్ఎస్ భారత్ మాతాకీ జై,అవాజ్ దో హమ్ ఏక్ హై అనే నినాదాలతో, దేశభక్తి పాటలతో పట్టణంలోని అన్ని ప్రధాన వీధులలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై పూల వర్షం కురిపించారు. పద సంచాలన్ తిరిగి శిశు మందిర్ చేరారు. ఈ కార్యక్రమములో దాదాపు 300 మంది బీజేపీ, ఏబీవీపీ ఆర్ ఎస్ ఎస్ పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన

• మృతుల కుటుంబాలకు పరిహారం

టిమీడియా, నవంబర్2,శ్రీకాకుళం:

జిల్లా కాశీబుగ్గలోని విజయ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాల నివాసాలకు వెళ్లిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వం ప్రకటించిన రూ.15 లక్షల చెక్కులను అందజేశారు. టెక్కలి, నందిగాం మండల పరిధిలోని పిట్టలిసరియా, రామేశ్వరం, శివరాంపురం గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఎవరూ అధైర్యపడవద్దని, కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్రమంత్రి రామ్మోహన్, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. దైవ దర్శనానికి వచ్చిన సమయంలో ఇలాంటి ఘటన జరగడం తీవ్రంగా కలిచివేసిందని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. ఆలయంలో ఇలాంటి ఘటన జరగడం బాధాకరం: ఏకాదశి పర్వదినాన భగవంతుడిని దర్శించడానికి వచ్చి ఆలయంలో మరణించడం బాధాకరమని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆలయ నిర్మాణం, నిర్వహణలో చిన్న చిన్న లోపాలు సరిచేసుకుంటే ఈ ప్రమాదం జరిగేది కాదని ఆయన వ్యాఖ్యానించారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం పలాస ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆలయ సంప్రోక్షణ, శుద్ధి పూర్తయిన తర్వాత పండితుల సూచనల మేరకు దర్శనాలు మళ్లీ ప్రారంభం అవుతాయని తెలిపారు. ఆలయంలో ఇలాంటి ఘటన జరగడం బాధాకరమని పేర్కొన్న మంత్రి ఆనం, తొక్కిసలాటపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నానని తెలిపారు. దర్యాప్తునకు ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ కూడా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లి తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ ఘటన దురదృష్టకరమని వ్యాఖ్యానించిన ఆయన, ఇప్పటికే ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తోందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. తొక్కిసలాటను వైఎస్సార్సీపీ రాజకీయంగా వాడుకుంటుంది: ఇక మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ, కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనను వైఎస్సార్సీపీ రాజకీయంగా వాడుకోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ చర్యలు ప్రజాస్వామ్య విలువలు, మానవత్వానికి విరుద్ధమని ఆమె మండిపడ్డారు. తొక్కిసలాటపై విచారణకు ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. బాధిత కుటుంబాలకు సహాయం అందించడానికి అందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రతే తమ ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. కాగా శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో చోటుచేసుకున్న తొక్కిసలాటలో 9 మంది మృతి చెందారు. కార్తీక ఏకాదశి దర్శనాల కోసం భారీగా భక్తులు తరలిరావడంతో శనివారం ఉదయం తొక్కిసలాట చోటుచేసుకుంది. ఆలయ ప్రవేశ మార్గం వద్ద భక్తుల తోపులాట చోటుచేసుకోగా, రెయిలింగ్ విరిగిపడి ఒకరిపై ఒకరు పడిపోయారు. దీంతో ఘటనా స్థలంలోనే ఏడుగురు మృతి చెందగా, ఆస్పత్రిలో మరో ఇద్దరు మృతి చెందారు.

ఊర చెరువు కట్టకు మరమ్మతులు పూర్తి

టిమీడియా, నవంబర్2,హనుమకొండ :

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హనుమకొండ గోపాల్ పూర్ ఊర చెరువులోనికి ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద నీరు చేరడంతో చెరువుకట్ట తెగిపోయి కింద ఉన్న కాలనీలు నీట మునగగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు సాగునీటి పారుదల శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. మరమ్మతు పనులు అన్ని ఆదివారంతో పూర్తయ్యాయి. అక్టోబర్ 29వ తేదీన తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షంతో ఎగువ ప్రాంతాల నుండి గోపాల్ పూర్ ఊర చెరువు సామర్థ్యానికి మించి వరద నీరు చేరడంతో చెరువు కట్ట తెగింది. దీంతో వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ఇతర కాలనీలు ముంపునకు గురయ్యాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు తెగిన చెరువు కట్టను మట్టి, ఇసుక బస్తాలతో పూడ్చి వరద నీరు దిగువ ప్రాంతానికి వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ఆదివారం సాగునీటి పారుదల శాఖ అధికారులు ఊర చెరువు కట్టకి సంబంధించి పూర్తిస్థాయి మరమ్మతులు చేయించారు. చెరువు కట్ట మరమ్మత్తు, పునరుద్ధరణ చర్యలను సాగునీటి పారుదల శాఖ అధికారులు డిఈఈ కిరణ్ కుమార్, డిఈ హర్షవర్ధన్, ఏఈ నజ్మా ఖానం క్షేత్రస్థాయిలో పనులు పూర్తయ్యే వరకు పర్యవేక్షించారు.

రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం

టీ మీడియా, నవంబర్ 2 ,టేక్మాల్:

టేక్మాల్ మండల కేంద్రంలోని చౌరస్తాలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు నిరసన చేపట్టారు. ప్రజలకు మేలు చేసే పథకాలను రద్దు చేయాలన్న వ్యాఖ్యలు ప్రజా వ్యతిరేకమని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా నిరసన తెలుపుతూ "ప్రజల పథకాలు రద్దు చేయొద్దు!" అంటూ నినాదాలు చేశారు. ప్రజల సంక్షేమ పథకాలపై దాడి చేస్తే బీజేపీ తీవ్రంగా పోరాటం చేస్తుందని నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రెడ్యా నాయక్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిద్ధిరాములు,జిల్లా నాయకులు ఎల్లుపేట రాజు, మండల ఉపాధ్యక్షులు కోయిలకొండ ప్రసాద్ దొడ్ల నాగరాజు,పట్టణ అధ్యక్షులు మంగలి వెంకట్, పట్లోళ్ల అశోక్ వడ్డె రాములు బూత్ అధ్యక్షుడు సంగమేశ్వర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

-నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి..

టీ మీడియా,నవంబర్ 2, శివంపేట్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లును శివంపేట మండల కేంద్రంలోని సికింద్లపూర్ గ్రామంలో మొట్టమొదటిగా ఇందిరమ్మ ఇల్లును రాతోటి రాములమ్మ లక్ష్మయ్య గౌడ్ దంపతులు నిర్మించుకున్న ఇంద్రమ్మ ఇల్లును రిబ్బన్ కట్ చేసి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నూతన గృహాన్ని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్

సామినేని మృతిపై న్యాయమైన విచారణ జరగాలి

- విచారణపై రాజకీయ వత్తిళ్లు సరికాదు
- 4, 5 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు.
- సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని , నున్నా

టిమీడియా, నవంబర్2,ఖమ్మం:

సిపిఎం సీనియర్ నాయకులు సామినేని రామారావు మృతి పైన న్యాయమైన విచారణ జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతీ అధ్యక్షతన స్థానిక సుందరయ్య భవనం నందు జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు లు మాట్లాడుతూ పాతర్లపాడు గ్రామంలో సిపిఎం ఎదుగుదలను చూసి ఓర్వలేక, సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆ గ్రామంలో సీపీఐ (ఎం) విజయం సాధించకూడదు అని రాజకీయంగా దుర్బుద్ధితో హత్యకు పాల్పడ్డారని అన్నారు. పచ్చని పల్లెలో సుపారి ఇచ్చి మర్డర్లు చేయించే సంస్కృతికి నాంది పలకడం సిగ్గుచేటు అన్నారు. ఇట్లాంటి సంస్కృతి పైన జిల్లాలోని ప్రజలు ఇప్పటికే చర్చించుకుంటున్నారని, ఇలాంటి చర్యలకు పూనుకుంటున్న వారికి, ప్రోత్సహిస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని వారు అన్నారు. పాతర్లపాడులో కాంగ్రెస్ గూండాలు రామారావుపై దాడి చేసి, కత్తితో పొడవడంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందారు. సామినేని హత్యకు బాధ్యులైన వారిని పట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, హేయమైన ఈ నేరానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపట్టి తగు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేసింది. జిల్లా పోలీస్ యంత్రాంగం నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కోరారు. సామినేని రామారావు హత్య కేసులో రాజకీయ ఒత్తిడిలు సరికాదన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం రాజకీయ ఒత్తిడిలకు లోన్ అవుతున్నట్టుగా అనిపిస్తుందని తెలిపారు. పోలీసులు బాధిత కుటుంబాన్ని విచారిస్తున్న తీరు చూస్తుంటే కేసును పక్కదారి పట్టించేందుకు కుట్రలు జరుగుతున్నాయనే అనుమానాలు వస్తున్నాయన్నారు. విచారణ పేరుతో బాధిత కుటుంబంపై పోలీసులు అనుసరిస్తున్న తీరు సరికాదన్నారు. హత్య చేసిన వారిపై కాకుండా బాధిత కుటుంబంపై విచారణ చేపట్టడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటివరకు ఫిర్యాదు మోపబడిన వారిని అరెస్టు చేయకపోవడం, సరైన విచారణ చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ హత్యను ప్రజాస్వామ్య వాదులంతా ముక్తకంఠంతో ఖండిరచాలని కోరారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా సామినేనిని హతమార్చిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 4, 5 తేదీల్లో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు నిరసన ప్రదర్శనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, కళ్యాణ వెంకటేశ్వరరావు, వై విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం, బండి పద్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా మెరుగు సత్యనారాయణ, మడిపల్లి గోపాల్ రావు

టిమీడియా, నవంబర్2,ఖమ్మం:

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఉన్న యర్రా శ్రీకాంత్ మరణంతో ఖాళీ అయిన స్థానాన్ని మధిర డివిజన్ సిపిఎం కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మెరుగు సత్యనారాయణలతో భర్తీ చేశారు. వీరిరువురిని ఆదివారం జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గానికి ఎన్నిక చేశారు.

మడిపల్లి గోపాలరావు

ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ అధ్యక్షుడిగా, కార్యదర్శిగా, డివైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, సిపిఎం చింతకాని మండల కార్యదర్శిగా 10 సంవత్సరాలు పనిచేశారు. ప్రస్తుతం సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శిగా వున్నారు. గత 25 ఏళ్ల నుంచి అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించినటువంటి చరిత్ర ఉంది.

మెరుగు సత్యనారాయణ

సింగరేణి మండలం రేలకాయలపల్లికి చెందిన మెరుగు సత్యనారాయణ కామ్రేడ్ ఏలూరి లక్ష్మీనారాయణ, కేవల్ నరసింహారావు, వినోదరావు రవికుమార్ గార్ల స్ఫూర్తితో, ఎస్ఎఫ్ఐ లో చేరి, ఇల్లందు డివిజన్ అధ్యక్షుడిగా, కార్యదర్శిగా 1989 నుంచి 1993 వరకు పనిచేశారు. 1997 లో కల్లుగీత కార్మిక సంఘం ఇల్లందు డివిజన్ కార్యదర్శిగా, అనంతరం సింగరేణి మండల పార్టీ కార్యదర్శిగా 1998 అక్టోబర్ 21 నుంచి 2009 డిసెంబర్ 6 వరకు పనిచేశారు. 2005లో జిల్లా కమిటీకి ఎన్నికైనారు. 2010, 2011 సం.లలో వైరా డివిజన్ కేంద్రంలో పనిచేయడం జరిగింది. 2011 నవంబర్ 25న ఇల్లందు డివిజన్ కార్యదర్శిగా ఎంపికై 2016 సెప్టెంబర్ 30 వరకు బాధ్యతలు నిర్వహించడం జరిగింది. 2016లో ఖమ్మం జిల్లా కేంద్రానికి వచ్చి బీసీ సబ్ ప్లాన్ చట్టం జిల్లా కార్యదర్శిగా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 2019 ఫిబ్రవరి నుండి వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

నూరాని మాజిద్ ప్రారంభోత్సవం

టీ మీడియా నవంబర్ 2 ముదిగొండ :

వనం వారి కృష్ణాపురంలో పునర్నిర్మాణం చేసిన నూరాని మాజిద్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల దేశంలో ప్రస్తుత పరిస్థితి బాగాలేదని వైపరీత్యాలు తగ్గి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రజలంతా ఐకమత్యంతో కలిసి ఉండాలని హిందూ ముస్లింలు ఐక్యంగా ఉండాలని ఎలాంటి వివాదాలకు తావివ్వవద్దని పేర్కొన్నారు. ఆ తర్వాత మాత సామరస్యాన్ని పాటిస్తూ గ్రామంలోని అయ్యప్ప స్వాములకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ముఫ్తీ మహమ్మద్ జలాలుద్దీన్ ఖాసిం సాహెబ్, షేక్ ముజాహిద్ మౌలానా సాబ్ సాహెబ్, డాక్టర్ నజీరుద్దీన్, షేక్ రంజాబ్ అలీ, షేక్ హుస్సేన్ సాహెబ్, షేక్ యాకూబ్, ముస్లిం ఐక్య సంఘం అధ్యక్షులు జనాబ్ షేక్ హుస్సేన్, రాజ్యాంగ పరిరక్షణ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

బిడ్డలను ప్రజాసేవకు అంకితమిచ్చిన జమిలి

- జమిలి కుటుంబాన్ని పరామర్శించిన ఏఐపడబ్ల్యూయు నేత వెంకట్

టీ మీడియా,నవంబర్ 02, సింగరేణి (కారేపల్లి):

బిడ్డలను ప్రజా సేవకు అంకితమిచ్చిన మూడ్ జమిలి ఆదర్శవంతురాలని భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. ఇటీవల తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ తల్లి జమిలి అనారోగ్యంతో మృతి చెందారు. జమిలి కుటుంబాన్ని ప్రజా సంఘాల నేతలు ఆదివారం పరామర్శించారు. జమిలి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి వెంకట్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీ జీవనాధారంగా ఉంటూనే పిల్లలను ప్రజాసేవకు అంకితం చేయడం ఎంతో ఉన్నతమైనది అని అన్నారు. పెద్ద కుమారుడు మూడ్ శోభన్ విద్యార్థి ఉద్యమం నుండి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడిగా ఎదిగాడన్నారు. తల్లి జమిలి ఆమె కుటుంబం ఇచ్చిన తోడ్పాటుతోనే శోభన్ రాష్ట్ర రైతు సంఘ బాధ్యతల లో ఉన్నారని తెలిపారు. జమిలి లాంటి తల్లుల తోడ్పాటును ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర గల ఉసిరికాయలపల్లి చైతన్యవంతమైనదని, ఆ వారసత్వమే ఎర్ర జెండా అనేక విజయాలు సాధించడానికి కారణమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, భద్రాద్రి కొత్తగూడెం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, జాస్తి రమేష్, సిఐటియు జిల్లా నాయకులు కే నరేంద్ర, జమిలి కుటుంబ సభ్యులు, కుమారులు, కోడళ్ళు పాల్గొన్నారు.

అసలు/నఖిలి జర్నలిస్టులు అంటే ఎవరు...?

బ్లాక్ మెయిల్ జర్నలిజం అంటే ఏంటీ...?

జర్నలిజం /జర్నలిస్టు అనే వారు అన్నదానికి భారత దేశంలో ప్రభుత్వ పరంగా ఇంత వరకు నిర్వచనం /ప్రాతీ పదిక /గుర్తింపు లేదు.

- ఆఫీస్ లేకుండానే మీడియా యజమానిగా /కార్యాలయం అనేది లేని వారు సంఘంగా చలామణి అయ్యే వారిపై మీ అభిప్రాయాలు ఎవరైనా తెలపండి.
- అక్రమ మార్గం లో అక్రిడేషన్ కార్డులు పొందటం/ఫోర్జరీ సంతకాలు చేసి అక్రిడేషన్ లు పొంది జర్నలిస్టులు గా చలామణి అయ్యే వారిపై చర్యలు తీసుకోకపోవటంపై అభిప్రాయాలు ప్లీజ్
- మీడియా ఎన్ని రకాలు, వీటిలో ప్రభుత్వ పరంగా గుర్తించిన మీడియా లు ఎన్ని వాటి వివరాలు తెలిసిన వారు తెలపండి
- జర్నలిజం /జర్నలిస్టులు ఎన్ని రకాలు. మధిర లో ఎన్ని రకాల జర్నలిస్టులు ఉన్నారు. %జు+%: క్రైమ్, కల్చరల్, ఎడ్యుకేషన్... ఇలా
- అక్రిడేషన్ అంటే ప్రభుత్వ పరమైన గుర్తింపు /హోదా నా రెండింటిలో ఏది... ఏమనుకుంటున్నారు.
- జర్నలిజం లో ఉన్న వారు నిరంతర విద్యార్థులు. సాయంత్రం 6 నుండి 9 వరకు ప్రింట్ లో ఉన్న వారు డేస్క్ టైం,వార్తలు బిజీ లో ఉంటారు. కొంతమంది కనీసం వారి మీడియా లో వారి పేరున వచ్చిన వార్త కూడా చదవరు..?సాయంత్రం అయ్యే సరికి జర్నలిజంయేతర పనుల్లో ఉంటారు. బయట మాత్రం జర్నలిస్టుగా చలామణి అవుతారు.
- ఎవరైనా ప్రెస్ నోట్ తో ప్రచురణ కోసం డబ్బులు(సర్వీస్ చార్జ్) ఇచ్చినా లేదా విలేకరి అడిగినా తప్పుగా చూస్తారు..

భిన్నంగా ప్రెస్ నోట్లు ఇచ్చే వారి నుండి/ప్రజాప్రతి నిధుల నుండి/అధికారులు /ప్రముఖుల నుండి అతను లేదా అతని మార్కెటింగ్ సిబ్బందిని పంపి మాకు (వార్షికోత్సవం/ఇయర్ టార్గెట్/క్యాలండర్)యాడ్ ఇవ్వండి.ఇవ్వక పోతే...నెగిటివ్ వార్తలు రాసి, వైట్ కలర్ వసూళ్లు చేసే వారు, డబ్బులు తీసుకొని బిల్లు ఇవ్వని వారిని, జిఎస్టీ ఉన్న బిల్లు ఇవ్వని వారిని, యాడ్ వేయకుండా న్యూస్ ఏజెన్సీ నుండి దొంగ బిల్లు ఇప్పించి డబ్బులు స్వాహా చేసే పనిని ఏమంటారు.?

- జర్నలిజం నుండి జర్నలిస్ట్ పుడతాడు. జర్నలిస్టు అనే పదం హోదా అనుకుంటున్నారా../భాద్యత అనుకుంటున్నారా../వృత్తి అనుకుంటున్నారా..? గౌరవప్రదమైన ఈ పదం తో కొంత మంది గౌరవనీయిలైన (గౌరవించదగిన వ్యక్తిగా అందరూ చూస్తారు, పిలుస్తారు).ఈ గౌరవం ఎక్కడ నుండి వచ్చింది అనుకుంటున్నారు.
- జర్నలిజం గొప్ప/జర్నలిస్ట్ గోప్ప. నేను మాత్రం జర్నలిస్టు కు జన్మనిచ్చిన జర్నలిజం గొప్ప అనుకున్నాను. మీరు ఏమి అనుకుంటున్నారు.

గమనిక: పై విషయాలు నా సందేహాలు నివృత్తి కోసమే..?ఎవరిని ఉద్దేశించినవి కావు.

ఇట్లు

శనగపాటి మురళీ కృష్ణ
ఇండిపెండెంట్ జర్నలిస్ట్
టి మీడియా కుటుంబం
8919710365

అమరవీరులకు ఘన నివాళి..

టీ మీడియా, నవంబర్ 2 ,కామేపల్లి:

సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ ప్రజాపంథా ఖమ్మం డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ, పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేషఉమికోసం భుక్తి కోసం పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం సమసమాజస్థాపనే లక్ష్యంగా దున్నే వాడికి భూమి కావాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకత్వంలో జరిగిన పోరాటాలలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘనంగా జోహార్లు అర్పిస్తూ అమరవీరుల స్వప్నాల సాఫల్యం కోసం సమర అమరవీరుల స్వప్నాల సాఫల్యం కోసం సమర సంకేతాలవుదామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ, ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ పిలుపునిచ్చారు. నిర్బంధాలను, కుట్ర కేసులను, ప్రభుత్వ పోలీసు, భూస్వామ్య, పెట్టుబడిదారీ వర్గాల దాడులను ఎదుర్కొని ఉద్యమాన్ని నిలబెట్టారు. రైతు, కూలీ, కార్మిక, విద్యార్థి, మహిళా, యువజన, మేధో రంగాలలో కృషి చేసి ఎందరినో రాజకీయ, సిద్ధాంత శీలురుగా తీర్చిదిద్దారు. అని వారు అన్నారు. అందుకే మనమంతా అమర వీరులు వారందరికీ వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిద్దాము. వారి ఉన్నత ఆశయాలను ముందుకు తీసుకు పోతామని శపథం చేద్దాం. వారి రాజకీయ, సిద్ధాంత కృషిని, ఆచరణ శీలతను మరింత మెరుగ్గా, కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసుకుని విప్లవ కృషిని, వారి త్యాగనిరతినీ ఉన్నతంగా కొనసాగిస్తామని ప్రతిన బూనుద్దాం. వందేళ్ళ కమ్యూనిస్టు విప్లవోద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలర్పించిన వారందరికీ విప్లవజోహార్లు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సీనియర్ నాయకులు సర్వయ్య వీరయ్య రాజు రాకేష్ సోనీ ప్రణయ్ శంకర్ కృష్ణ దాస్ రాము తదితరులు పాల్గొన్నారు

గురుకుల విద్యాసంస్థల పూర్వ వైభవానికి పరిరక్షణ సమితి ముందడుగు

టీ మీడియా, నవంబర్ 2, ఘట్ కేసర్ :

ఘట్ కేసర్ గురుకుల విద్యాసంస్థల పూర్వ వైభవం తీసుకురావడానికి గురుకుల్ పరిరక్షణ సమితి ముందడుగు వేసిందని స్థానిక నాయకులు పూర్వ విద్యార్థులు స్పష్టం చేశారు. ఆదివారం ఘట్ కేసర్ లో గురుకుల పరిరక్షణ సమితి సమావేశం జరిగింది. సమావేశంలో పలు అంశాలపై చర్చ జరిగింది. గురుకుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యార్థిని, విద్యార్థులకు నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను, పురోగతులను ఇక ముందు చేయాల్సిన పనుల గురించి చర్చించడం జరిగింది. అనంతరం మరుగుదొడ్ల నిర్మాణ పనుల పురోగతులను పరిశీలించడం జరిగింది.రైల్వే గేట్ దగ్గర అసంపూర్తిగా మిగిలిన కాంపౌండ్ వాల్ ను అక్కడి నుంచి వచ్చే దారిని మూసివేయుటకు ఇనుప కంచె వేయుటకు దాత కందకట్ల మాధవరెడ్డి ముందుకురావడం అభినందనీయమని గురుకుల పరీక్ష సమితి కన్వీనర్ అంకం సురేష్ కుమార్ యాదవ్ మాధవ రెడ్డికి ధన్యవాదములు తెలియజేశారు. మరుగుదొడ్ల నిర్మాణానికి మాజీ ఎంపిటిసి డి. రఘు రూ. 5వేలు, పూర్వ విద్యార్థి మాజీ సర్పంచ్ వేముల సంజీవ గౌడ్ రూ. 5వేలు, పూర్వ విద్యార్థులు ఎం.ఏ ఖలీల్ 1000 లీటర్ల వాటర్ ట్యాంక్, చుక్కల రవిశంకర్ 1000 లీటర్ల వాటర్ ట్యాంక్, చిలుగూరి వెంకటేష్ రూ. 10వేలు, రామలింగేష్ రూ. 1000, పన్నీర్ గంగాధర్ రూ.1000 నిర్మాణ పనులకు సహాయం అందించారు. ఈ సందర్భంగా గురుకుల్ పరిరక్షణ సమితి వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇక దాతలు ముందుకు వచ్చి నిర్మాణ పనులు పూర్తి చేయుటలో భాగస్వామ్యం కావాలని గురుకుల్ పరిరక్షణ సమితి విన్నవించడం జరిగింది. ఈ సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

పెద్ద చెరువు వద్ద గంగమాత విగ్రహ ప్రతిష్ట

టీ మీడియా నవంబర్ 2 ,మెట్ పల్లి :

మెట్ పల్లి గంగాపుత్ర సంఘం ఆధ్వర్యంలో పెద్ద చెరువు వద్ద గంగా మాత దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం జరిగింది. రెండవ రోజు ఉదయం హోమము, కర్మణా పుణ్యవచనం, స్థాపిత దేవాతర్పనం, మంత్రపుష్పం ప్రత్యేక పూజ అనంతరం మహిళలతో కుంకుమ అర్చన కార్యక్రమం వేదమంత్రాలతో మూల మంత్ర హోమములు సంబర హోమములు స్వప్నం ధాన్యపల పుష్ప షయ్యాది వాసనం మంగళహారతి కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.అనంతరం నిర్వాహకులు మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు పర్రె శంకర్ మాట్లాడుతూ మూడు రోజులపాటు ప్రతిష్టా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సోమవారం రోజు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, కళ్యాణం, అన్నా ప్రసాదము కార్యక్రమం ఉందని ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ అధ్యక్షులు ఆర్మూర్ నరేందర్, బెస్త సంఘం అధ్యక్షులు మాన్కాల చిన్నయ్య, ఆర్మూర్ రాజేష్, కుడుముల సాయన్న, మాన్కాల పోచయ్య, మగిడి సురేష్, పర్మి నర్సయ్య, ఆర్మూర్ గంగన్న, పారుపల్లి రమేష్, పరిమి లక్ష్మణ్, పారిపెల్లి కిషన్, ఆర్మూర్ రంజిత్, మాన్కాల గంగాధర్, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంక్ లో కర్ర ప్యానల్ విజయం

- సోమవారం సమావేశం చైర్మన్ ఎన్నిక

టీ మీడియా నవంబర్ 2 ,కరీంనగర్:

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు జరిగిన ఎన్నికలలో కర్ర రాజశేఖర్ ప్యానల్ మెజారిటీ డైరెక్టర్ స్థానాలను దక్కించుకుంది. పోలింగ్ శనివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు జరుగగా ఓట్ల లెక్కింపు ఆదివారం వరకు కొనసాగింది. మూడు ప్యానల్ అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించాగా మాజీ ఛైర్మన్ కర్ర రాజశేఖర్ ప్యానల్ నుండి 9 మంది గెలుపొందారు.. కర్ర రాజశేఖర్ ప్యానల్ కు పార్టీ లకు అతీతంగా మద్దతు లభించడంతో ఆయన ప్యానల్ గెలుపు సులువైనది. గడ్డం విలాస్ రెడ్డి ప్యానల్ నుండి ఒక్కరూబుకూడా గెలుపొందలేదు. కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్రావుప్యానల్ నుండి ఇద్దరువమాత్రమే గే లుపొందరు. కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు 12 డైరెక్టర్ స్థానాలకు 56 మంది పోటీ పదగా 43 మంది 9 జనరల్ స్థానాలకు, ఐదుగురు రెండు మహిళా స్థానాలకు, ఒక ఎస్సీ, ఎస్టీ స్థానానికి 8 మంది పోటీ పడ్డారు. కర్ర రాజశేఖర్ ప్యానల్లో డైరెక్టర్లుగా టి.వీరారెడ్డి, బాశెట్టి కిషన్ దేశ వేదం, బండ ప్రశాంత్ దీపక్, బొమ్మరాతి సాయికృష్ణ, సరిల్ల రతన్ రాజు, ముద్దసాని శ్వేత, వరాల జ్యోతిలు విజయసాదించారు. వెలిచాల రాజేందర్రావు నిర్మల భరోసా ప్యానల్ అనురాసు కుమార్, ఉయ్యాల ఆనందంలు విజయం సాదించారు. వీరితో పాటు ప్యానల్ కు సంబందంబ్లేకుండా కన్న సాయి గెలిచారు. సోమవారం సమావేశం నిర్వహించి చైర్మన్ ను ఎన్నుకుంటారు. రాజశేఖర్ చైర్మన్ ఎన్నిక లాంఛనం కానుంది.

సాహ్రూట్ అవార్డు అందుకున్న పిచ్చయ్య

టీ మీడియా నవంబర్ 2 ,మరంపల్లి:

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ విజేత కళాపూర్ణ నటశ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్యను వరించిన రంగస్థల సేవా సాహ్రూట్ అవార్డ్. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి హైదరాబాద్ నందు విశ్వజనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు కళావేదికలు విశ్వజనని ఫౌండేషన్ వార్షికోత్సవంలో భాగంగా అంగరంగ వైభవంగా నృత్య ప్రదర్శనలు సంగీత విభావరితో అలరించిన కార్యక్రమంలో మిమిక్రీ సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా మరంపల్లి మండలం కేంద్రానికి చెందిన కళా ప్రపూర్ణ నట శ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య ఎన్టీఆర్ వాక్చాతుర్యాన్ని తన స్వరంలో వినిపించి సభా వేదికను ఉర్రూతలూగించారు. చాణక్యుని ఏకపాత్రాభినయంలో జన రంజకం చేశారు. శ్రీకృష్ణదేవరాయల గెటప్ లో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసి అతిథుల చేత శభాష్ అనిపించారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో గుంటి పిచ్చయ్య మాటలతో, వేషధారణతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. ఈ సందర్భంగా డాక్టర్ గుంటి పిచ్చయ్యని కళా రంగ విశిష్ట సేవలను గుర్తించి అభినయ శిల్పి రంగస్థల సేవ సాహ్రూట్ బిరుదులతో పాటుగా ప్రశంస పత్రం సీల్డ్, గోల్డ్ మెడల్ తో ప్రముఖుల సినీ నటులు గౌతమరాజు, టీవీ ఫిల్మ్ కళాకారులు శ్రీనివాస గుప్తా ఘనంగా సత్కరించారు.

నూతన పిఆర్సి రిపోర్టును ప్రకటించాలి

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్

టీ మీడియా,నవంబర్ 02, సింగరేణి (కారేపల్లి):

రాష్ట్ర ప్రభుత్వం విద్య ఉపాధ్యాయ సమస్యల పట్ల తక్షణమే స్పందించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ డిమాండ్ చేశారు ఆదివారం సింగరేణి మండల యూటీఎఫ్ 12వ మహాసభ ఖమ్మం లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన షేక్ రంజాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ,ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్సీ కమిటీ వేసిందని, ఆ రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ బిల్లులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, బిల్లులు, టీఎస్జిఎల్ఐ, సరెండర్ బిల్లులు ,మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణాధికారి పోస్టులైన డీఈవో, డిప్యూటీ డిఇఓ ,ఎంఈఓ పోస్టులను వెంటనే మంజూరు చేసి ఖాళీలను భర్తీచేయాలని కోరారు. ఏప్.ఎఫ్. డబ్ల్యూ ప్రధాన కార్యదర్శి జీవీ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ యూటీఎఫ్ ప్రారంభించిన ఏప్.ఎఫ్. డబ్ల్యూ కుటుంబ సంక్షేమ పథకం ద్వారా మృతిచెందిన 48 మంది కుటుంబాలకు రూ. 6 లక్షలు చొప్పున రూ. 3 కోట్ల ఇచ్చి యూటీఎఫ్ సామాజిక బాధ్యత లో భాగం అయిందన్నారు. ఈ మహాసభ లో సంఘం జిల్లా కార్యదర్శులు బానోత్ రాందాస్, ధర్మసోత్ నాగేశ్వరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుధాకర్, వట్టికొండ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బండి కృష్ణా రావు, ఎం.నరసింహారావు టీ. శేషయ్య , బీ. శంకర్, భీమా, బహదూర్ లాల్, ఎం. బాలు, తులసిదాస్, రమాదేవి, శ్రీలత, హబీబాబేగం సోఫియా బేగం, కృష్ణా పాల్గొన్నారు.

యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

సింగరేణి మండల యూటీఎఫ్ నూతన కమిటీని మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు కేవీ కృష్ణా రావు, ప్రధాన కార్యదర్శిగా బానోత్ మంగీలాల్, ఉపాధ్యక్షులు గా ఆర్. నాగలక్ష్మి, బీ. సూర్య, కోశాధికారి ఎటుకూరి నాగేశ్వరరావు, ఆడిటర్ దార రాంబాబు, ఏప్.ఎఫ్. డబ్ల్యూ మండల కన్వీనర్ గా మద్దినేని నాగేశ్వరరావు, కార్యదర్శులు గా పీ. రామారావు, ఎన్. శివకోటి, జీ. సంతులాల్, .ఏ. సుజాత, కృష్ణజ్యోతి, కే. నరేంద్ర, ఎస్. పవన్ కళ్యాణ్, బీ. బాలకృష్ణ, డీ. కిరణ్, అకడమిక్ కమిటీ కన్వీనర్ గా డీ. ఈర్య, మాహిళ కన్వీనర్ బీ. సునీత, క్రీడా కన్వీనర్ శ్రీరాములు, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ మత్తోజ్ సోమయ్య చారి, సోషల్ మీడియా కన్వీనర్ గా బానోత్ మురళీ లతో పాటు కాంప్లెక్స్ లకు కన్వీనర్, కో కన్వీనర్ లను ఎన్నుకున్నారు.

జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

టీ మీడియా నవంబర్ 2 ,లక్షెట్టిపేట:

సీఐటీయు ఆధ్వర్యంలో ఈనెల నవంబర్ 15, 16న జరిగే సీఐటీయు 3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక ఐబీ ఆవరణలో నిర్వహించిన సీఐటీయు మండల కన్